గ్రాఫ్ కాగితాలనును ఉపయోగించి వాటి వైశాల్యాలను కనుగొనండి. దీని నుండి మనం ఏమి గ్రహించవచ్చు?




*Fig 10.14*

What do we infer from this?

We find that in each case,

**Area of the square = side × side**

You may use this as a formula in doing problems.

**Example 13 :** Find the area of a rectangle whose length and breadth are 12 cm and 4 cm respectively.

**Solution :** Length of the rectangle = 12 cm

Breadth of the rectangle = 4 cm

Area of the rectangle = length × breadth

= 12 cm × 4 cm = 48 sq cm.

**Example 14 :** Find the area of a square plot of side 8 m.

**Solution :** Side of the square = 8 m

Area of the square = side × side

= 8 m × 8 m = 64 sq m.

**Example 15 :** The area of a rectangular piece of cardboard is 36 sq cm and its length is 9 cm. What is the width of the cardboard?

**Solution :** Area of the rectangle = 36 sq cm

Length = 9 cm

Width = ?

Area of a rectangle = length × width

So, width = $\frac{\text{Area}}{\text{Length}} = \frac{36}{9}$ = 4 cm

Thus, the width of the rectangular cardboard is 4 cm.

**Example 16 :** Bob wants to cover the floor of a room 3 m wide and 4 m long by squared tiles. If each square tile is of side 0.5 m, then find the number of tiles required to cover the floor of the room.

**Solution :** Total area of tiles must be equal to the area of the floor of the room.

Length of the room = 4 m

Breadth of the room = 3 m

Area of the floor = length × breadth

= 4 m × 3 m = 12 sq m

Area of one square tile = side × side

= 0.5 m × 0.5 m



ప్రతి సందర్భంలోనూ మనం దీనిని కనుగొంటాం,

**చతురస్రం యొక్క వైశాల్యం = భుజం × భుజం**

సమస్యలను సాధించడంలో మీరు దీనిని సూత్రం గా ఉపయోగించవచ్చు..

**ఉదాహరణ 13:** పొడవు మరియు వెడల్పులు వరుసగా 12 సెం. మీ మరియు 4 సెం. మీ ఉన్న ఒక దీర్ఘచతురస్ర వైశాల్యాన్ని కనుగొనండి..

**సాధన:** దీర్ఘచతురస్రం యొక్క పొడవు = 12 సెం. మీ

దీర్ఘచతురస్రం యొక్క వెడల్పు = 4 సెం. మీ

దీర్ఘచతురస్రం వైశాల్యం = పొడవు × వెడల్పు

= 12 సెం. మీ × 4 సెం. మీ = 48 చ. సెం. మీ .

**ఉదాహరణ 14:** 8 మీటర్ల భుజం గా గల ఒక చదరపు ప్లాట్(స్థలం) యొక్క వైశాల్యాన్ని కనుగొనండి.

**సాధన:** చతురస్రం యొక్క భుజం = 8 మీ

చతురస్రం యొక్క వైశాల్యంా భుజం × భుజం

= 8 మీ × 8 మీ = 64 చ. మీ

**ఉదాహరణ 15:** ఒక దీర్ఘచతురస్రాకారపు కార్డ్ బోర్డ్ యొక్క వైశాల్యం 36 చదరపు సెంమీ మరియు దాని పొడవు 9 సెంమీ. కార్డ్ బోర్డ్ యొక్క వెడల్పు ఎంత?

**సాధన:** దీర్ఘచతురస్రాకారం యొక్క వైశాల్యం = 36 చ. సెం. మీ

పొడవు = 9 సెం. మీ

వెడల్పు = ?

దీర్ఘచతురస్రాకారం యొక్క వైశాల్యం = పొడవు × వెడల్పు

కాబట్టి, వెడల్పు = $\frac{\text{వైశాల్యం}}{\text{పొడవు}}$ $\frac{36}{9} = 4$ సెం. మీ

**ఉదాహరణ 16:** బాబ్ 3 మీటర్ల వెడల్పు మరియు 4 మీటర్ల పొడవు గల ఒక గది నేలను చతురస్రాకార టైల్స్ తో పేర్చాలని అనుకుంటున్నాడు. ఒకవేళ ప్రతి చదరపు టైల్ 0.5 మీటర్ల సైజులో ఉన్నట్లయితే, అప్పుడు గది నేలపై పేర్చడానికి అవసరమైన టైల్స్ సంఖ్యను కనుగొనండి..

**సాధన:** టైల్స్ యొక్క మొత్తం వైశాల్యం తప్పనిసరిగా గది నేల వైశాల్యానికి సమానంగా ఉండాలి.

గది యొక్క పొడవు = 4 మీ గదివెడల్పు = 3 మీ

నేల యొక్క వైశాల్యం = పొడవు × వెడల్పు

= 4 మీ × 3 మీ = 12 చ. మీ

ఒక చదరపు టైల్ యొక్క వైశాల్యం = భుజము × భుజము

= 0.5 మీ × 0.5 మీ



$= 0.25$ sq m

Number of tiles required $= \dfrac{\text{Area of the floor}}{\text{Area of one tile}} = \dfrac{12}{0.25} = \dfrac{1200}{25} = 48$ tiles.

**Example 17 :** Find the area in square metre of a piece of cloth 1m 25 cm wide and 2 m long.

**Solution :** Length of the cloth = 2 m

Breadth of the cloth = 1 m 25 cm = 1 m + 0. 25 m = 1.25 m

(since 25 cm = 0.25m)

Area of the cloth = length of the cloth × breadth of the cloth

= 2 m × 1.25 m = 2.50 sq m

## EXERCISE 10.3

1. Find the areas of the rectangles whose sides are :
   (a) 3 cm and 4 cm (b) 12 m and 21 m (c) 2 km and 3 km (d) 2 m and 70 cm
2. Find the areas of the squares whose sides are :
   (a) 10 cm (b) 14 cm (c) 5 m
3. The length and breadth of three rectangles are as given below :
   (a) 9 m and 6 m (b) 17 m and 3 m (c) 4 m and 14 m
   Which one has the largest area and which one has the smallest?
4. The area of a rectangular garden 50 m long is 300 sq m. Find the width of the garden.
5. What is the cost of tiling a rectangular plot of land 500 m long and 200 m wide at the rate of ₹ 8 per hundred sq m.?
6. A table-top measures 2 m by 1 m 50 cm. What is its area in square metres?
7. A room is 4 m long and 3 m 50 cm wide. How many square metres of carpet is needed to cover the floor of the room?
8. A floor is 5 m long and 4 m wide. A square carpet of sides 3 m is laid on the floor. Find the area of the floor that is not carpeted.
9. Five square flower beds each of sides 1 m are dug on a piece of land 5 m long and 4 m wide. What is the area of the remaining part of the land?
10. By splitting the following figures into rectangles, find their areas (The measures are given in centimetres).

(a)




(b)



= 0.25 చ.మీ.

అవసరమైన టైల్స్ సంఖ్య = $\frac{\text{నేల యొక్క వైశాల్యం}}{\text{ఒక చదరపు టైల్ యొక్క వైశాల్యం}} = \frac{12}{0.25} = \frac{1200}{25} = 48$ టైల్స్

**ఉదాహరణ 17:** 2 మీటర్ల పొడవు మరియు 1మీ 25 సెం. మీ వెడల్పు గల ఒక గుడ్డ ముక్క యొక్క వైశాల్యం చదరపు మీటర్ల లో కనుగొనండి.

**సాధన:** గుడ్డ యొక్క పొడవు = 2 మీ

గుడ్డ యొక్క వెడల్పు = 1 మీ 25 సెం. మీ = 1 మీ + 0. 25 మీ = 1.25 మీ (25 సెం. మీ = 0.25 మీ)

గుడ్డ యొక్క వైశాల్యం = గుడ్డ యొక్క పొడవు × గుడ్డ యొక్క వెడల్పు

= 2 మీ × 1.25 మీ = 2.50 చ .మీ

## అభ్యాసం 10.3

1. క్రింది కొలతలు భుజాలుగాగల దీర్ఘచతురస్రాల వైశాల్యాలు కనుగొనుము.
   (a) 3 సెం. మీ మరియు 4 సెం. మీ (b) 12 మీ మరియు 21 మీ
   (c) 2 కి. మీ మరియు 3 కి. మీ (d) 2 మీ మరియు 70 సెం. మీ
2. క్రింది కొలతలు భుజాలుగాగల చతురస్రాల వైశాల్యాలు కనుగొనుము?:
   (a) 10 సెం. మీ (b) 14 సెం. మీ (c) 5 మీ
3. మూడు దీర్ఘచతురస్రాల పొడవు, వెడల్పులు ఈ కింది విధంగా ఉన్నాయి.:
   (a) 9 మీ మరియు 6 మీ (b) 17 మీ మరియు 3 మీ (c) 4 మీ మరియు 14 మీ
   వీటిలో ఏది అత్యధిక వైశాల్యం కలిగి ఉంది మరియు ఏది అత్యల్ప వైశాల్యం కలిగి ఉంది?
4. పొడవు 50 మీ కలిగిన దీర్ఘచతురస్రాకార తోట యొక్క వైశాల్యం 300 చ. మీ . తోట యొక్క వెడల్పు కనుగొనుము .
5. చదరపు మీటరకు ₹8 చొప్పున పొడవు 500 మీ మరియు వెడల్పు 200 మీ కలిగిన దీర్ఘచతురస్రాకార భూమిని టైలింగ్ చేయడానికి అయ్యే ఖర్చు ఎంత?
6. ఒక బల్ల ఉపరితలం 2 మీ ×1 మీ 50 సెం. మీ కొలతలు కలిగి ఉంది. దాని వైశాల్యం చదరపు మీటర్లలో ఎంత?
7. ఒక గది 4 మీటర్ల పొడవు మరియు 3 మీ 50 సెంమీ వెడల్పు ఉంటుంది. గది యొక్క నేలను కప్పడానికి ఎన్ని చదరపు మీటర్ల కార్పెట్ అవసరం అవుతుంది?
8. ఒక గది నేల 5 మీటర్ల పొడవు మరియు 4 మీటర్ల వెడల్పు కలిగి ఉంది. నేలపై 3 మీటర్ల భుజం గల ఒక చతురస్రాకార కార్పెట్ వేయబడింది. కార్పెట్ వేయని గది నేల వైశాల్యాన్ని కనుగొనండి.
9. 5 మీటర్ల పొడవు మరియు 4 మీటర్ల వెడల్పు ఉన్న భూమిలో 1 మీ భుజం గల ఐదు చదరపు ఫ్లవర్ బెడ్ లు (పూలతోటలు) త్రవ్వబడ్డాయి. మిగిలిన భూమి యొక్క వైశాల్యం ఎంత?
10. కింది బొమ్మలను దీర్ఘచతురస్రాకారంగా విభజించి వాటి వైశాల్యాన్ని కనుగొనండి.? (కొలతలు సెంటీమీటర్లలో ఇవ్వబడ్డాయి

(a)




(b)



11. Split the following shapes into rectangles and find their areas. (The measures are given in centimetres)



(a)



(b)



(c)

12. How many tiles whose length and breadth are 12 cm and 5 cm respectively will be needed to fit in a rectangular region whose length and breadth are respectively:
(a) 100 cm and 144 cm (b) 70 cm and 36 cm.

**A challenge!**

On a centimetre squared paper, make as many rectangles as you can, such that the area of the rectangle is 16 sq cm (consider only natural number lengths).

(a) Which rectangle has the greatest perimeter?

(b) Which rectangle has the least perimeter?

If you take a rectangle of area 24 sq cm, what will be your answers?

Given any area, is it possible to predict the shape of the rectangle with the greatest perimeter? With the least perimeter? Give example and reason.

## What have we discussed?

1. Perimeter is the distance covered along the boundary forming a closed figure when you go round the figure once.
2. (a) Perimeter of a rectangle = 2 × (length + breadth)
   (b) Perimeter of a square = 4 × length of its side
   (c) Perimeter of an equilateral triangle = 3 × length of a side
3. Figures in which all sides and angles are equal are called regular closed figures.
4. The amount of surface enclosed by a closed figure is called its area.
5. To calculate the area of a figure using a squared paper, the following conventions are adopted :
   (a) Ignore portions of the area that are less than half a square.
   (b) If more than half a square is in a region. Count it as one square.
   (c) If exactly half the square is counted, take its area as $\frac{1}{2}$ sq units.
6. (a) Area of a rectangle = length × breadth
   (b) Area of a square = side × side

11. కింది ఆకారాలను దీర్ఘ చతురస్రాలుగా విభజించండి, వాటి వైశాల్యాన్ని కనుగొనండి. (కొలతలు సెం.మీ. లలో ఇవ్వబడ్డాయి)



(a) (b) (c)

12. క్రింది పొడవు , వెడల్పు లు గల దీర్ఘ చతురస్రాకార ప్రాంతాన్ని పూర్తిగా పరచటానికి 12 సెం. మీ మరియు 5 సెం. మీ పొడవు , వెడల్పు లు వరుసగా గా గల ఎన్ని టైల్స్ అవసరం అవుతాయి?:
(a) 100 సెం.మీ మరియు 144 సెం.మీ (b) 70 సెం.మీ మరియు 36 సెం.మీ .

**ఒక సవాలు!**

ఒక సెంటీమీటర్ చదరపు కాగితంపై, మీకు వీలైనన్ని దీర్ఘచతురస్రాకారాలను తయారు చేయండి. తద్వారా దీర్ఘచతురస్రాకారం యొక్క వైశాల్యం 16 చదరపు సెంమీ (సహజ సంఖ్య పొడవులను మాత్రమే పరిగణించండి).

(a) ఏ దీర్ఘచతురస్రాకారం అత్యధిక చుట్టుకొలతను కలిగి ఉంది?

(b) ఏ దీర్ఘచతురస్రాకారం తక్కువ చుట్టుకొలతను కలిగి ఉంది?

ఒకవేళ మీరు 24 చదరపు సెం.మీ. దీర్ఘచతురస్రాకారం తీసుకున్నట్లయితే, మీ సమాధానాలు ఏమిటి?

ఇచ్చిన వైశాల్యానికి, గరిష్ఠ చుట్టుకొలత గల దీర్ఘచతురస్రాఅకారాన్ని అంచనా వేయడంసాధ్యమేనా?కనిష్ఠ కొలతకు కూడా? ఉదాహరణ మరియు కారణాలు ఇవ్వండి.

## మనము ఏమి చర్చించాము?

1. చుట్టుకొలత అనేది సరిహద్దు వెంబడి ప్రయాణించిన దూరాన్ని సూచిస్తుంది. మీరు పటం చుట్టూ ఒకసారి వెళ్ళినప్పుడు ఒక సంవృత పటం ఏర్పడుతుంది..
2. (a) ఒక దీర్ఘచతురస్రం యొక్క చుట్టుకొలత = 2 × (పొడవు + వెడల్పు)
   (b) ఒక చతురస్రం యొక్క చుట్టుకొలత = 4 × దాని భుజం యొక్క పొడవు
   (c) సమబాహు త్రిభుజం యొక్క చుట్టుకొలత = 3 × దాని భుజం యొక్క పొడవు
3. అన్ని భుజాలు మరియు కోణాలు సమానంగా ఉన్న పటాలను క్రమ సంవృత పటాలు అంటారు..
4. ఒక సంవృత పటంచే ఆవరించబడిన ఉపరితల పరిమాణాన్ని దాని వైశాల్యం అంటారు..
5. చతురస్రాకార కాగితాన్ని ఉపయోగించి పటం యొక్క వైశాల్యాన్ని లెక్కించడానికి కింది పద్ధతులను అనుసరించండి.
   (a) సగం చదరపు కంటే తక్కువ వైశాల్యం ఉన్న భాగాలను విస్మరించండి..
   (b) ఒక ప్రాంతంలో సగం కంటే ఎక్కువ చతురస్రం ఉన్నట్లయితే. దానిని ఒక చతురస్రం వలె లెక్కించండి.
   (c) ఒకవేళ చతురస్రం సరిగ్గా సగం లెక్కించినట్లయితే, దాని వైశాల్యాన్ని $\frac{1}{2}$ చ. యూ గా తీసుకోండి..
6. (a) ఒక దీర్ఘచతురస్రం యొక్క వైశాల్యం = పొడవు × వెడల్పు
   (b) దీర్ఘచతురస్రం యొక్క వైశాల్యం = భుజం × భుజం

# Algebra

0650CH11

Chapter 11

## 11.1 Introduction

Our study so far has been with numbers and shapes. We have learnt numbers, operations on numbers and properties of numbers. We applied our knowledge of numbers to various problems in our life. The branch of mathematics in which we studied numbers is **arithmetic**. We have also learnt about figures in two and three dimensions and their properties. The branch of mathematics in which we studied shapes is **geometry**. Now we begin the study of another branch of mathematics. It is called **algebra**.

The main feature of the new branch which we are going to study is the use of letters. Use of letters will allow us to write rules and formulas in a general way. By using letters, we can talk about any number and not just a particular number. Secondly, letters may stand for unknown quantities. By learning methods of determining unknowns, we develop powerful tools for solving puzzles and many problems from daily life. Thirdly, since letters stand for numbers, operations can be performed on them as on numbers. This leads to the study of algebraic expressions and their properties.

You will find algebra interesting and useful. It is very useful in solving problems. Let us begin our study with simple examples.

## 11.2 Matchstick Patterns

Ameena and Sarita are making patterns with matchsticks. They decide to make simple patterns of the letters of the English alphabet. Ameena takes two matchsticks and forms the letter L as shown in Fig 11.1 (a).

# బీజగణితము

అధ్యాయం 11

W2J7B2

## 11.1 పరిచయం

ఇప్పటివరకు మన అధ్యయనం సంఖ్యలు మరియు ఆకారాలతో సాగింది. సంఖ్యలు, సంఖ్యలపై ప్రక్రియలు మరియు సంఖ్యల ధర్మాలను నేర్చుకున్నాము. మనము మన జీవితంలోని వివిధ సమస్యలకు ఈ సంఖ్యల జ్ఞానాన్ని అన్వయించాము. సంఖ్యలను గురించి అధ్యయనం చేసే గణిత శాఖని **అంకగణితం** అంటాము. అలాగే రెండు మరియు మూడు మితులు గల పటాలు మరియు వాటి ధర్మాల గురించి కూడా తెలుసుకున్నాము. ఆకారాలను అధ్యయనం చేసే గణిత శాస్త్ర విభాగమే **జ్యామితి**. ఇప్పుడు మనము గణితశాస్త్రం యొక్క మరొక శాఖను అధ్యయనం చేస్తాము. దీనిని **బీజగణితం** అంటారు.

మనం అధ్యయనం చేయబోయే కొత్త శాఖలో ప్రధాన లక్షణం అక్షరాలను ఉపయోగించడం. అక్షరాలను ఉపయోగించడం వల్ల నియమాలు మరియు సూత్రాలను సాధారణ పద్ధతిలో రాయవచ్చు. అక్షరాలను ఉపయోగించడం ద్వారా, మనం నిర్దిష్ట సంఖ్య గురించి మాత్రమే కాకుండా ఏదైనా సంఖ్య గురించి మాట్లాడవచ్చు. రెండవది, అక్షరాలు తెలియని రాశులను సూచిస్తాయి. తెలియని వాటిని గుర్తించే పద్ధతులను నేర్చుకోవడం ద్వారా, మనము రోజువారీ జీవితంలో పజిల్స్ మరియు అనేక సమస్యలను పరిష్కరించడానికి శక్తివంతమైన సాధనాలను అభివృద్ధి చేస్తాము. మూడవదిగా, అక్షరాలు సంఖ్యలను సూచిస్తాయి కాబట్టి, వాటిపై సంఖ్యల వలె ప్రక్రియలను చేయవచ్చు. ఇది బీజగణిత సమాసాలు మరియు వాటి లక్షణాల అధ్యయనానికి దారి తీస్తుంది.

బీజగణితము ఆసక్తికరంగా మరియు ఉపయోగకరంగా ఉంటుందని తెలుసుకుంటారు. సమస్యల పరిష్కారానికి ఇది చాలా ఉపయోగపడుతుంది. సరళమైన ఉదాహరణలతో మన అధ్యయనాన్ని ప్రారంభిద్దాం.

## 11.2 అగ్గిపుల్ల అమరికలు

అమీనా, సరిత అగ్గిపుల్లలతో అమరికలు తయారు చేస్తున్నారు. వారు ఆంగ్ల వర్ణమాల యొక్క అక్షరాల యొక్క సాధారణ అమరికలను తయారు చేయాలని నిర్ణయించుకుంటారు. అమీనా రెండు అగ్గిపుల్లలను తీసుకొని పటం. 11.1 (a) లో చూపిన విధంగా L అక్షరాన్ని ఏర్పరుస్తుంది.




*Fig 11.1*

Then Sarita also picks two sticks, forms another letter L and puts it next to the one made by Ameena [Fig 11.1 (b)].

Then Ameena adds one more L and this goes on as shown by the dots in Fig 11.1 (c).

Their friend Appu comes in. He looks at the pattern. Appu always asks questions. He asks the girls, "How many matchsticks will be required to make seven Ls"? Ameena and Sarita are systematic. They go on forming the patterns with 1L, 2Ls, 3Ls, and so on and prepare a table.

**Table 1**

| Number of Ls formed | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | .... | .... |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Number of matchsticks required | 2 | 4 | 6 | 8 | 10 | 12 | 14 | 16 | .... | .... |

Appu gets the answer to his question from the Table 1; 7Ls require 14 matchsticks.



While writing the table, Ameena realises that the number of matchsticks required is twice the number of Ls formed.

Number of matchsticks required = 2 × number of Ls.

For convenience, let us write the letter $n$ for the number of Ls. If one L is made, $n = 1$; if two Ls are made, $n = 2$ and so on; thus, $n$ can be any natural number 1, 2, 3, 4, 5, .... We then write, Number of matchsticks required = $2 \times n$.



Instead of writing $2 \times n$, we write $2n$. Note that $2n$ is same as $2 \times n$.

Ameena tells her friends that her rule gives the number of matchsticks required for forming any number of Ls.

Thus, For $n = 1$, the number of matchsticks required = $2 \times 1 = 2$

For $n = 2$, the number of matchsticks required = $2 \times 2 = 4$

For $n = 3$, the number of matchsticks required = $2 \times 3 = 6$ etc.

These numbers agree with those from Table 1.




*పటం 11.1*

అప్పుడు సరిత కూడా రెండు అగ్గిపుల్లలను తీసుకుని, మరొక అక్షరం L ను ఏర్పరుస్తుంది మరియు అమీనా చేసిన దాని పక్కన పెట్టింది [పటం.11.1 (బి)].

తర్వాత అమీనా మరో L ని జోడిస్తుంది మరియు ఇలా ఒకదానిపక్కన ఒకటి పెట్టుకుంటూ వెళితే వచ్చు అమరిక 11.1 (సి) లోని చుక్కల ద్వారా చూపబడింది.

ఇంతలో వాళ్ళ స్నేహితుడు అప్పు లోపలికి వచ్చాడు.అతను ఆ అమరిక వైపు చూసాడు. అప్పు ఎప్పుడూ ప్రశ్నలు అడిగేవాడు. అతను "ఏడు L లు చేయడానికి ఎన్ని అగ్గిపుల్లలు కావాలి"?అని అమ్మాయిలను అడిగాడు. అమీనా, సరైన పద్ధతిని అనుసరిస్తారు. 1L, 2Lలు, 3Lలు, ....మొదలగు అమరికలను ఏర్పరచి, పట్టికను సిద్ధం చేసారు.

**పట్టిక.1**

| తయారు చేసిన Lల సంఖ్య | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | .... | .... |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అవసరమైన మొత్తం అగ్గిపుల్లల సంఖ్య | 2 | 4 | 6 | 8 | 10 | 12 | 14 | 16 | .... | .... |

అప్పు తన ప్రశ్నకు పట్టిక 1 నుండి సమాధానం పొందాడు 7L లకు 14 అగ్గిపుల్లలు అవసరము అని తెలుస్తోంది.



పట్టికను రాస్తున్నప్పుడు, అగ్గిపుల్లల సంఖ్య ఏర్పడిన L ల సంఖ్య కు రెండు రెట్లు అని అమీనా గ్రహించింది. అవసరమైన అగ్గిపుల్లల సంఖ్య $= 2 \times$ L ల సంఖ్య కొరకు n అక్షరాన్ని రాస్తాము. ఒక L ను చేస్తే, $n = 1$; రెండు L లు తయారు చేయబడితే, $n = 2$ మొదలైనవి అందువలన, n ఏదైనా సహజ సంఖ్య 1, 2, 3, 4, 5,.... కావచ్చు, కావున అవసరమైన అగ్గిపుల్లల సంఖ్య $= 2 \times n$ అని మనము రాస్తాము.



$2 \times n$ అని వ్రాయడానికి బదులుగా, $2n$ అని రాస్తాము. $2n$ మరియు $2 \times n$ లు సమానమని గమనించండి.

అమీనా తన స్నేహితులతో తన నియమం ఎన్ని Lల లైనా ఏర్పరచడానికైనా అవసరమైన అగ్గిపుల్లల సంఖ్యని ఇస్తుంది అని చెప్పింది.

అందువలన, $n = 1$ కు, అవసరం అయిన అగ్గిపుల్లల సంఖ్య $= 2 \times 1 = 2$

$n = 2$ కు, అవసరమైన అగ్గిపుల్లల సంఖ్య $= 2 \times 2 = 4$

$n = 3$ కు, అవసరమైన అగ్గిపుల్లల సంఖ్య $= 2 \times 3 = 6$ మొదలైనవి.

ఈ సంఖ్యలు పట్టిక.1 లోని వాటితో ఏకీభవిస్తున్నాయి.

Sarita says, “The rule is very powerful! Using the rule, I can say how many matchsticks are required to form even 100 Ls. I do not need to draw the pattern or make a table, once the rule is known”.
Do you agree with Sarita?

## 11.3 The Idea of a Variable

In the above example, we found a rule to give the number of matchsticks required to make a pattern of Ls. The rule was :

**Number of matchsticks required = 2*n***

Here, $n$ is the number of Ls in the pattern, and $n$ takes values 1, 2, 3, 4,.... Let us look at Table 1 once again. In the table, the value of $n$ goes on changing (increasing). As a result, the number of matchsticks required also goes on changing (increasing).

***n* is an example of a variable. Its value is not fixed; it can take any value 1, 2, 3, 4, ... . We wrote the rule for the number of matchsticks required using the variable *n*.**

The word ‘variable’ means something that can vary, i.e. change. The value of a variable is not fixed. It can take different values.

We shall look at another example of matchstick patterns to learn more about variables.

## 11.4 More Matchstick Patterns

Ameena and Sarita have become quite interested in matchstick patterns. They now want to try a pattern of the letter C. To make one C, they use three matchsticks as shown in Fig. 11.2(a).




*Fig 11.2*

Table 2 gives the number of matchsticks required to make a pattern of Cs.

**Table 2**

| Number of Cs formed | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | .... | .... | .... |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Number of matchsticks required | 3 | 6 | 9 | 12 | 15 | 18 | 21 | 24 | .... | .... | .... |

"నియమము చాలా శక్తివంతమైనది!" అని సరిత చెప్తూ, నియమాన్ని ఉపయోగించి, "100 L లు ఏర్పడటానికి ఎన్ని అగ్గిపుల్లలు అవసరమో నేను చెప్పగలను. నియమం తెలిసిన తర్వాత అమరికను గీయడం లేదా పట్టికను తయారు చేయడం అవసరం లేదు." అని అంది. మీరు సరితతో ఏకీభవిస్తారా?

## 11.3 చరరాశి యొక్క భావన

పై ఉదాహరణలో, Lల అమరికను రూపొందించడానికి అవసరమైన అగ్గిపుల్లల సంఖ్యను ఇవ్వడానికి మనము ఒక నియమాన్ని కనుగొన్నాము.

**ఆ నియమం అవసరమైన అగ్గిపుల్లల సంఖ్య = $2n$**

ఇక్కడ, $n$ అనేది అమరికలోని L ల సంఖ్య, మరియు $n$ = 1, 2, 3, 4,... విలువలను తీసుకుంటుంది. పట్టిక.1ని మరోసారి చూద్దాం. పట్టికలో, $n$ విలువ మారుతూ ఉంటుంది (పెరుగుతోంది). ఫలితంగా, అవసరమైన అగ్గిపుల్లల సంఖ్య కూడా మారుతూ ఉంటుంది (పెరుగుతోంది).

**$n$ అనేది చరరాశికి ఒక ఉదాహరణ. దాని విలువ స్థిరంగా ఉండదు ఇది 1, 2, 3, 4 ...లలో ఏదైనా విలువ తీసుకోవచ్చు, మనము అవసరమైన అగ్గిపుల్లల సంఖ్యకు నియమాన్ని $n$ అను చరరాశిని ఉపయోగించి రాస్తాము.**

"చరరాశి" అనే పదానికి అర్థం "మారవచ్చు", అంటే "విలువ మారుతూ వుండేది" చరరాశి విలువ స్థిరంగా ఉండదు. ఇది విభిన్న విలువలను తీసుకోవచ్చు.

చరరాశి గురించి మరింత తెలుసుకోవడానికి అగ్గిపుల్ల అమరికల యొక్క మరొక ఉదాహరణను చూద్దాం.

## 11.4 మరికొన్ని అగ్గిపుల్ల అమరికలు

అమీనా మరియు సరిత అగ్గిపుల్లల అమరికలపై చాలా ఆసక్తిని కలిగి ఉన్నారు. వారు ఇప్పుడు C అక్షరం యొక్క అమరికను ప్రయత్నించాలనుకుంటున్నారు. ఒక C చేయడానికి, వారు 11.2(ఎ)లో చూపిన విధంగా మూడు అగ్గిపుల్లలను ఉపయోగించారు.



(a) (b) (c) (d)

*పటం 11.2*

C ల అమరికను రూపొందించడానికి అవసరమైన అగ్గిపుల్లల సంఖ్యను పట్టిక 2 అందిస్తుంది.

**పట్టిక.2**

| ఏర్పడిన C ల సంఖ్య | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | .... | .... | .... |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అవసరమైన మొత్తం అగ్గిపుల్లల సంఖ్య | 3 | 6 | 9 | 12 | 15 | 18 | 21 | 24 | .... | .... | .... |

Can you complete the entries left blank in the table?

Sarita comes up with the rule :
**Number of matchsticks required = 3*n***

She has used the letter *n* for the number of Cs; *n* is a variable taking on values 1, 2, 3, 4, ...

Do you agree with Sarita ?

Remember $3n$ is the same as $3 \times n$.

Next, Ameena and Sarita wish to make a pattern of Fs. They make one F using 4 matchsticks as shown in Fig 11.3(a).




*Fig 11.3*

Can you now write the rule for making patterns of F?

Think of other letters of the alphabet and other shapes that can be made from matchsticks. For example, U (⊔), V (\/), triangle (△), square (□) etc. Choose any five and write the rules for making matchstick patterns with them.

## 11.5 More Examples of Variables

We have used the letter *n* to show a variable. Raju asks, "Why not *m*"? There is nothing special about *n*, any letter can be used.

> **One may use any letter as *m, l, p, x, y, z* etc. to show a variable. Remember, a variable is a number which does not have a fixed value. For example, the number 5 or the number 100 or any other given number is not a variable. They have fixed values. Similarly, the number of angles of a triangle has a fixed value i.e. 3. It is not a variable. The number of corners of a quadrilateral (4) is fixed; it is also not a variable. But *n* in the examples we have looked is a variable. It takes on various values 1, 2, 3, 4, ... .**



మీరు పట్టికలో ఖాళీగా ఉన్న గడులను పూర్తి చేయగలరా?

సరిత ఒక నియమముతో ముందుకు వచ్చింది.

అవసరమైన అగ్గిపుల్లల సంఖ్య $= 3n$

ఆమె C ల సంఖ్య కోసం $n$ అనే అక్షరాన్ని ఉపయోగించింది $n$ అనేది 1, 2, 3, 4, ... విలువలను తీసుకునే చరరాశి.

మీరు సరితతో ఏకీభవిస్తారా?

$3n$ అనునది $3 \times n$ కి సమానమని గుర్తుంచుకోండి.

తర్వాత, అమీనా మరియు సరిత F అక్షరం యొక్క అమరికను తయారు చేయాలని కోరుకుంటున్నారు. వారు ఒక F ను తయారు చేయటానికి పటము. 11.3(ఎ)లో చూపిన విధంగా 4 అగ్గిపుల్లలను ఉపయోగించారు.



పటం 11.3

మీరు ఇప్పుడు F యొక్క అమరికలను రూపొందించడానికి నియమాన్ని వ్రాయగలరా?

అగ్గిపుల్లలతో తయారు చేయగల వర్ణమాలలోని ఇతర అక్షరాలు మరియు ఇతర ఆకారాల గురించి ఆలోచించండి. ఉదాహరణకు, U (⊔), V (V), త్రిభుజం(△), చతురస్రం(□) మొదలైనవి. ఏదైనా ఐదింటిని ఎంచుకుని, వాటితో అగ్గిపుల్ల అమరికలను తయారు చేయడానికి నియమాలను వ్రాయండి.

## 11.5 చరరాశులకు మరికొన్ని ఉదాహరణలు

పై సందర్భాలలో చరరాశిని చూపించడానికి $n$ అనే అక్షరాన్ని ఉపయోగించాము. "ఎందుకు $m$"?ని వాడకూడదు అని రాజు అడిగాడు, ప్రత్యేకంగా $n$ వాడాలని ఏమీ లేదు, ఏ అక్షరాన్నైనా ఉపయోగించవచ్చు.

**చరరాశిని చూపించడానికి $m, l, p, x, y, z$ మొదలైన ఏదైనా అక్షరాన్ని ఉపయోగించవచ్చు. గుర్తుంచుకోండి, చరరాశి అనేది స్థిర విలువ లేని సంఖ్య. ఉదాహరణకు, సంఖ్య 5 లేదా సంఖ్య 100 లేదా ఏదైనా ఇతర సంఖ్య చరరాశి కాదు. వాటికి స్థిర విలువలు ఉంటాయి. అదేవిధంగా, త్రిభుజం యొక్క కోణాల సంఖ్య స్థిరముఅనగా 3 కావున ఇది చరరాశి కాదు. చతుర్భుజం యొక్క శీర్షాల సంఖ్య స్థిరంగా ఉంటుంది. అది కూడా చరరాశి కాదు. కానీ మనం చూసిన ఉదాహరణలలో $n$ అనేది చరరాశి. ఇది వివిధ విలువలను 1, 2, 3, 4, ... తీసుకుంటుంది.**






Let us now consider variables in a more familiar situation.

Students went to buy notebooks from the school bookstore. Price of one notebook is ₹ 5. Munnu wants to buy 5 notebooks, Appu wants to buy 7 notebooks, Sara wants to buy 4 notebooks and so on. How much money should a student carry when she or he goes to the bookstore to buy notebooks?

This will depend on how many notebooks the student wants to buy. The students work together to prepare a table.

**Table 3**

| Number of notebooks required | 1 | 2 | 3 | 4 | 5 | ..... | $m$ | ..... |
|---|---|---|---|---|---|---|---|---|
| Total cost in rupees | 5 | 10 | 15 | 20 | 25 | ..... | $5m$ | ..... |

The letter $m$ stands for the number of notebooks a student wants to buy; $m$ is a variable, which can take any value 1, 2, 3, 4, ... . The total cost of $m$ notebooks is given by the rule :

The total cost in rupees $= 5 \times$ number of note books required

$= 5m$

If Munnu wants to buy 5 notebooks, then taking $m = 5$, we say that Munnu should carry ₹ $5 \times 5$ or ₹ 25 with him to the school bookstore.



*Fig 11.4*

Let us take one more example. For the Republic Day celebration in the school, children are going to perform mass drill in the presence of the chief guest. They stand 10 in a row (Fig 11.4). How many children can there be in the drill?

The number of children will depend on the number of rows. If there is 1 row, there will be 10 children. If there are 2 rows, there will be $2 \times 10$ or 20 children and so on. If there are $r$ rows, there will be $10r$ children

మనం ఇప్పుడు చరరాశులను మరింత సుపరిచితమైన పరిస్థితిలో పరిశీలిద్దాం.




విద్యార్థులు పాఠశాల పుస్తకాల దుకాణంలో నోట్‌బుక్‌లు కొనుగోలు చేసేందుకు వెళ్లారు. ఒక నోట్‌బుక్ ధర ₹ 5. మున్ను 5 నోట్‌బుక్‌లు కొనాలనుకుంటున్నాడు, అప్పు 7 నోట్‌బుక్‌లు కొనాలనుకుంటున్నాడు, సారా 4 నోట్‌బుక్‌లు కొనాలనుకుంటున్నాడు. ఒక విద్యార్థి నోట్‌బుక్‌లు కొనడానికి పుస్తక దుకాణానికి వెళ్లినప్పుడు ఎంత డబ్బు తీసుకెళ్లాలి?

విద్యార్థి ఎన్ని నోట్‌బుక్‌లు కొనాలనుకుంటున్నారనే దానిపై ఇది ఆధారపడి ఉంటుంది. విద్యార్థులు కలిసి పట్టికను సిద్ధం చేసారు.

**పట్టిక 3**

| కావలసిన నోట్‌బుక్‌ల సంఖ్య | 1 | 2 | 3 | 4 | 5 | ..... | $m$ | ..... |
|---|---|---|---|---|---|---|---|---|
| మొత్తం వెల(రూపాయలలో) | 5 | 10 | 15 | 20 | 25 | ..... | $5m$ | ..... |

$m$ అనే అక్షరం విద్యార్థి కొనుగోలు చేయాలనుకుంటున్న నోట్‌బుక్‌ల సంఖ్యను సూచిస్తుంది; $m$ అనేది చరరాశి, ఇది 1, 2, 3, 4, ... మొదలగు ఏదైనా విలువలను తీసుకుంటుంది. $m$ నోట్‌బుక్‌ల మొత్తం ధర ఈ కింది నియమం ద్వారా ఇవ్వబడింది:

మొత్తం ధర(రూపాయిలలో) $= 5 \times$ అవసరమైన నోట్ పుస్తకాల సంఖ్య

$= 5m$

మున్ను 5 నోట్‌బుక్‌లు కొనాలనుకుంటే, $m = 5$, తీసుకుంటే, ₹ $5 \times 5$ లేదా ₹ 25 లను మున్ను పాఠశాల పుస్తక దుకాణానికి తీసుకువెళ్లాలని మనము చెప్పవచ్చు.

ఇంకొక ఉదాహరణ తీసుకుందాం. పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథి సమక్షంలో చిన్నారులు మాస్ డ్రిల్ చేయనున్నారు.వారు ఒక అడ్డు వరుసకి 10 మంది చొప్పున నిలబడాలని అనుకున్నారు (పటం. 11.4). డ్రిల్‌లో ఎంత మంది పిల్లలు ఉండవచ్చు?



*పటం 11.4*

పిల్లల సంఖ్య, అడ్డు వరుసల సంఖ్యలపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ 1 అడ్డు వరుస ఉంది అని అనుకుంటే, అప్పుడు 10 మంది పిల్లలు ($1 \times 10$) ఉంటారు. 2 అడ్డు వరుసలు ఉంటే, $2 \times 10$ లేదా 20 మంది పిల్లలు ఉంటారు. $r$ అడ్డు వరుసలు ఉంటే, $10\,r$ పిల్లలు

in the drill; here, $r$ is a variable which stands for the number of rows and so takes on values 1, 2, 3, 4, ... .

In all the examples seen so far, the variable was multiplied by a number. There can be different situations as well in which numbers are added to or subtracted from the variable as seen below.

Sarita says that she has 10 more marbles in her collection than Ameena. If Ameena has 20 marbles, then Sarita has 30. If Ameena has 30 marbles, then Sarita has 40 and so on. We do not know exactly how many marbles Ameena has. She may have any number of marbles.

But we know that, Sarita's marbles = Ameena's marbles + 10.

We shall denote Ameena's marbles by the letter $x$. Here, $x$ is a variable, which can take any value 1, 2, 3, 4,... ,10,... ,20,... ,30,... . Using $x$, we write Sarita's marbles = $x + 10$. The expression $(x + 10)$ is read as '$x$ plus ten'. It means 10 added to $x$. If $x$ is 20, $(x + 10)$ is 30. If $x$ is 30, $(x + 10)$ is 40 and so on.

> The expression $(x + 10)$ cannot be simplified further.
> Do not confuse $x + 10$ with $10x$, they are different.
> In $10x$, $x$ is multiplied by 10. In $(x + 10)$, 10 is added to $x$.
> We may check this for some values of $x$.
> For example,
> If $x = 2$, $10x = 10 \times 2 = 20$ and $x + 10 = 2 + 10 = 12$.
> If $x = 10$, $10x = 10 \times 10 = 100$ and $x + 10 = 10 + 10 = 20$.



Raju and Balu are brothers. Balu is younger than Raju by 3 years. When Raju is 12 years old, Balu is 9 years old. When Raju is 15 years old, Balu is 12 years old. We do not know Raju's age exactly. It may have any value. Let $x$ denote Raju's age in years, $x$ is a variable. If Raju's age in years is $x$, then Balu's age in years is $(x - 3)$. The expression $(x - 3)$ is read as $x$ minus three. As you would expect, when $x$ is 12, $(x - 3)$ is 9 and when $x$ is 15, $(x - 3)$ is 12.

## EXERCISE 11.1

1. Find the rule which gives the number of matchsticks required to make the following matchstick patterns. Use a variable to write the rule.

   (a) A pattern of letter T as 

   (b) A pattern of letter Z as 

డ్రిల్ లో ఉంటారు. ఇక్కడ, $r$ అనేది వరుసల సంఖ్యను సూచించే చరరాశి మరియు 1, 2, 3, 4, ... విలువలను తీసుకుంటుంది.

ఇప్పటివరకు చూసిన అన్ని ఉదాహరణలలో, చరరాశి సంఖ్యతో గుణించబడింది. దిగువ చూసినట్లుగా చరరాశికు సంఖ్యలు కలుపబడిన లేదా తీసివేయబడిన విభిన్న పరిస్థితులు కూడా ఉండవచ్చు.

అమీనా కంటే 10 గోళీలు ఎక్కువగా సేకరించానని సరిత చెప్పింది. అమీనా వద్ద 20 గోళీలు ఉంటే, సరిత వద్ద 30, అమీనా వద్ద 30 గోళీలు ఉంటే, సరితవద్ద 40 ఉన్నాయి. అమీనావద్ద ఎన్ని గోళీలు ఉన్నాయో మనకు ఖచ్చితంగా తెలియదు. ఆమెకు ఎన్నో గోళీలు ఉండవచ్చు.

కానీ సరిత గోళీలు = అమీనా గోళీలు + 10 అని

మనకు తెలుస్తోంది, మనము అమీనా గోళీలను $x$ అక్షరంతో సూచిస్తాము. ఇక్కడ, $x$ అనేది చరరాశి, ఇది 1, 2, 3, 4,... ,10,... ,20,... ,30,లలో ఏదైనా విలువను తీసుకోవచ్చు. $x$ ఉపయోగించి సరిత గోళీలు = $x + 10$ అని మనము రాస్తాము.

$(x + 10)$ అనే వ్యక్తీకరణను '$x$ ప్లస్ పది' అని చదువుతాము. అంటే $x$ కి 10 కలుపబడినది. $x$ అనేది 20 అయితే $(x + 10)= 30$. $x$ అనేది 30 అయితే, $(x + 10) = 40$ మొదలైనవి.

సమాసము $(x + 10)$ మరింత సూక్ష్మీకరించబడదు. $x + 10$ని $10x$తో సమానమని అనుకోకూడదు. అవి విభిన్నంగా (వేరు వేరుగా)ఉంటాయి. $10x$లో, $x$ 10తో గుణించబడుతుంది. $(x + 10)$లో, $x$ కి 10 కూడబడుతోంది. మనము $x$ కి కొన్ని విలువలు తీసుకుని దీనిని సరిచూడవచ్చు.

ఉదాహరణకి,

$x = 2$, అయితే, $10x = 10 \times 2 = 20$ మరియు $x + 10 = 2 + 10 = 12$.

$x = 10$, అయితే, $10x = 10 \times 10 = 100$ మరియు $x + 10 = 10 + 10 = 20$.



రాజు, బాలు అన్నదమ్ములు. బాలు, రాజు కంటే 3 సంవత్సరాలు చిన్నవాడు. రాజుకి 12 ఏళ్లు ఉన్నప్పుడు బాలుకి 9 ఏళ్లు. రాజుకి 15 ఏళ్లు ఉన్నప్పుడు బాలుకి 12 ఏళ్లు. రాజు వయస్సు మనకు ఖచ్చితంగా తెలియదు. దీనికి ఏదైనా విలువ ఉండవచ్చు. $x$ అనేది రాజు వయస్సును సంవత్సరాలలో సూచిస్తుందని అనుకొనుము. $x$ అనేది చరరాశి. రాజు వయస్సు $x$ (సంవత్సరాలలో) అయితే, బాలు వయస్సు $(x - 3)$ సంవత్సరాలు. సమాసము $(x - 3)$ ని $x$ మైనస్ మూడు'గా చదువుతాము. మీరు ఊహించినట్లుగా $x$ అనేది 12 అయినప్పుడు, $(x - 3) = 9$ మరియు $x$ అనేది 15 అయినప్పుడు, $(x - 3)= 12$.

## అభ్యాసం 11.1

1. కింది అగ్గిపుల్ల అమరికలను రూపొందించడానికి అవసరమైన అగ్గిపుల్లల సంఖ్యను తెలిపే నియమాన్ని కనుగొనండి. నియమాన్ని వ్రాయడానికి చరరాశిని ఉపయోగించండి.

   (ఎ) T గా T అక్షరం యొక్క అమరిక

   (బి) Z గా Z అక్షరం యొక్క అమరిక

(c) A pattern of letter U as 

(d) A pattern of letter V as 

(e) A pattern of letter E as 

(f) A pattern of letter S as 

(g) A pattern of letter A as 

2. We already know the rule for the pattern of letters L, C and F. Some of the letters from Q.1 (given above) give us the same rule as that given by L. Which are these? Why does this happen?

3. Cadets are marching in a parade. There are 5 cadets in a row. What is the rule which gives the number of cadets, given the number of rows? (Use $n$ for the number of rows.)

4. If there are 50 mangoes in a box, how will you write the total number of mangoes in terms of the number of boxes? (Use $b$ for the number of boxes.)

5. The teacher distributes 5 pencils per student. Can you tell how many pencils are needed, given the number of students? (Use $s$ for the number of students.)

6. A bird flies 1 kilometer in one minute. Can you express the distance covered by the bird in terms of its flying time in minutes? (Use $t$ for flying time in minutes.)

7. Radha is drawing a dot Rangoli (a beautiful pattern of lines joining dots) with chalk powder. She has 9 dots in a row. How many dots will her Rangoli have for $r$ rows? How many dots are there if there are 8 rows? If there are 10 rows?



*Fig 11.5*

8. Leela is Radha's younger sister. Leela is 4 years younger than Radha. Can you write Leela's age in terms of Radha's age? Take Radha's age to be $x$ years.

9. Mother has made laddus. She gives some laddus to guests and family members; still 5 laddus remain. If the number of laddus mother gave away is $l$, how many laddus did she make?

10. Oranges are to be transferred from larger boxes into smaller boxes. When a large box is emptied, the oranges from it fill two smaller boxes and still 10 oranges remain outside. If the number of oranges in a small box are taken to be $x$, what is the number of oranges in the larger box?

11. (a) Look at the following matchstick pattern of squares (Fig 11.6). The squares are not separate. Two neighbouring squares have a common matchstick. Observe the patterns and find the rule that gives the number of matchsticks



(a) (b) (c) (d)

*Fig 11.6*

(సి)  గా అక్షరం U యొక్క అమరిక

(డి)  గా అక్షరం V యొక్క అమరిక

(ఇ)  గా అక్షరం E యొక్క అమరిక

(ఎఫ్)  గా అక్షరం S యొక్క అమరిక

(జి)  గా అక్షరం A అమరిక

2. L, C మరియు F అక్షరాల అమరిక కు సంబందించిన నియమం మనకు ఇప్పటికే తెలుసు. Q.1 నుండి కొన్ని అక్షరాలు (పైన ఇవ్వబడ్డాయి) L ద్వారా ఇచ్చిన నియమాన్ని వీటిలో కొన్ని పాటిస్తాయి. అవి ఏవి? ఇలా ఎందుకు జరుగుతుంది?

3. క్యాడెట్లు పెరేడ్ లో కవాతు చేస్తున్నారు. ఒక అడ్డ వరుసకు 5 మంది క్యాడెట్లు ఉన్నారు. అడ్డ వరుసల సంఖ్యను బట్టి క్యాడెట్ల సంఖ్యను ఇచ్చే నియమం ఏమిటి? (అడ్డ వరుసల సంఖ్య కోసం $n$ ఉపయోగించండి.)

4. ఒక పెట్టెలో 50 మామిడి పండ్లు ఉంటే, మొత్తం మామిడిపండ్ల సంఖ్యను పెట్టెల సంఖ్యలలో ఎలా రాస్తారు? (పెట్టెల సంఖ్య కోసం $b$ ను ఉపయోగించండి.)

5. ఉపాధ్యాయుడు ప్రతి విద్యార్థికి 5 పెన్సిళ్లను పంపిణీ చేస్తారు. ఇచ్చిన విద్యార్థుల సంఖ్యను బట్టి ఎన్ని పెన్సిళ్లు అవసరమో మీరు చెప్పగలరా? (విద్యార్థుల సంఖ్య కోసం $s$ ఉపయోగించండి.)

6. ఒక పక్షి ఒక నిమిషంలో 1 కిలోమీటరు ఎగురుతుంది. పక్షి ప్రయాణించగల దూరాన్ని పక్షి ఎగిరిన సమయం నిమిషాలలో వ్యక్తపరచండి. (ఎగిరే సమయం నిమిషాల కోసం $t$ ఉపయోగించండి.)

7. రాధ ముగ్గు పిండితో చుక్కల ముగ్గు (చుక్కలను రేఖలతో కలిపే అందమైన నమూనా) గీస్తోంది. ఒక అడ్డ వరుసకి 9 చుక్కలు ఉన్నాయి. $r$ అడ్డ వరుసలకు ఆమె ముగ్గులో ఎన్ని చుక్కలు ఉంటాయి? 8 అడ్డ వరుసలు ఉంటే ఎన్ని చుక్కలు ఉంటాయి? 10 అడ్డ వరుసలు ఉంటే ఎన్ని చుక్కలు ఉంటాయి?



*పటం 11.5*

8. లీల రాధ చెల్లెలు. రాధ కంటే లీల 4 సంవత్సరాలు చిన్నది. మీరు లీల వయస్సును రాధ వయస్సు పరంగా వ్రాయగలరా? రాధ వయస్సును $x$ సంవత్సరాలుగా తీసుకోండి.

9. తల్లి లడ్డూలు చేసింది. ఆమె అతిథులు మరియు కుటుంబ సభ్యులకు కొన్ని లడ్డూలను ఇచ్చింది ఇంకా 5 లడ్డూలు మిగిలాయి. తల్లి ఇచ్చిన లడ్డూల సంఖ్య $l$, అయితే, ఆమె తయారు చేసిన లడ్డూలు ఎన్ని?

10. నారింజ పండ్లను పెద్ద పెట్టెల నుండి చిన్న పెట్టెల్లోకి మార్చాలి. ఒక పెద్ద పెట్టెను ఖాళీ చేసినప్పుడు, దానిలోని నారింజపండ్లు రెండు చిన్న పెట్టెలను నింపగా ఇంకా 10 నారింజలు మిగిలి ఉంటాయి. చిన్న పెట్టెలోని నారింజ పండ్ల సంఖ్యను $x$ గా తీసుకుంటే, పెద్ద పెట్టెలోని నారింజ పండ్ల సంఖ్య ఎంత?

11. (ఎ) క్రింది చతురస్రాల అగ్గిపుల్ల అమరికను చూడండి (పటం. 11.6). చతురస్రాలు విడివిడిగా లేవు. రెండు పక్కపక్క చతురస్రాలు ఒక ఉమ్మడి అగ్గిపుల్లని కలిగి ఉంటాయి. అమరికలను గమనించి చతురస్రాల పరంగా అగ్గిపుల్లల సంఖ్యను తెలిపే నియమాన్ని కనుగొనండి.



(a) (b) (c) (d)

*పటం 11.6*

in terms of the number of squares. (Hint : If you remove the vertical stick at the end, you will get a pattern of Cs.)

(b) Fig 11.7 gives a matchstick pattern of triangles. As in Exercise 11 (a) above, find the general rule that gives the number of matchsticks in terms of the number of triangles.




*Fig 11.7*

## What have we discussed?

1. We looked at patterns of making letters and other shapes using matchsticks. We learnt how to write the general relation between the number of matchsticks required for repeating a given shape. The number of times a given shape is repeated varies; it takes on values 1,2,3,... . It is a variable, denoted by some letter like $n$.
2. A variable takes on different values, its value is not fixed. The length of a square can have any value. It is a variable. But the number of angles of a triangle has a fixed value 3. It is not a variable.
3. We may use any letter $n, l, m, p, x, y, z$, etc. to show a variable.
4. A variable allows us to express relations in any practical situation.
5. Variables are numbers, although their value is not fixed. We can do the operations of addition, subtraction, multiplication and division on them just as in the case of fixed numbers. Using different operations we can form expressions with variables like $x - 3$, $x + 3$, $2n$, $5m$, $\frac{p}{3}$, $2y + 3$, $3l - 5$, etc.





(సూచన: మీరు చివర నిలువు పుల్లను తీసివేస్తే, మీరు C ల యొక్క అమరికను పొందుతారు.)

(బి) పటం 11.7 త్రిభుజాల అగ్గిపుల్ల నమూనాను ఇస్తుంది. పైన ఉన్న అభ్యాసం. 11 (ఎ)లో వలె, త్రిభుజాల సంఖ్య పరంగా అగ్గిపుల్లల సంఖ్యను అందించే సాధారణ నియమాన్ని కనుగొనండి.




*పటం 11.7*

## మనము ఏమి చర్చించాము?

1. అగ్గిపుల్లలను ఉపయోగించి అక్షరాలు మరియు ఇతర ఆకారాలను తయారు చేసే అమరికలను మనము చూసాము. ఇచ్చిన ఆకారాన్ని పునరావృతం చేయడంకొరకు అవసరమైన అగ్గిపుల్లల సంఖ్యకు మధ్య సాధారణ సంబంధాన్ని ఎలా వ్రాయాలో నేర్చుకున్నాము. ఇచ్చిన ఆకారాన్ని ఎన్నిసార్లు పునరావృతం చేస్తారో ఆ సంఖ్య మారుతూ ఉంటుంది ఇది 1, 2, 3,..మొదలగు విలువలను తీసుకుంటుంది. దీనిని చరరాశి అంటారు, దీనిని $n$ వంటి అక్షరం తో సూచిస్తారు.
2. చరరాశి వేర్వేరు విలువలను తీసుకుంటుంది, దాని విలువ స్థిరంగా ఉండదు. చతురస్రం యొక్క పొడవు ఏదైనా విలువను కలిగి ఉంటుంది. ఇది ఒకచరరాశి. కానీ త్రిభుజం యొక్క కోణాల సంఖ్య 3, స్థిర విలువను కలిగి ఉంటుంది ఇది చరరాశి కాదు.
3. చరరాశి ని చూపించడానికి మనం $n, l, m, p, x, y, z,$ మొదలైన ఏదైనా అక్షరాన్ని ఉపయోగించవచ్చు.
4. ఏదైనా ఆచరణాత్మక సంధర్భాలలో సంబంధాలను వ్యక్తీకరించడానికి చరరాశి అనుమతిస్తుంది.
5. విలువ స్థిరంగా లేనప్పటికీ చరరాసులు కూడా సంఖ్యలు అవుతాయి, స్థిర సంఖ్యల మాదిరిగానే వాటిపై కూడిక, తీసివేత, గుణకారం మరియు భాగహారం వంటి ప్రక్రియలను మనం చేయవచ్చు. చరరాశులపై వివిధ ప్రక్రియలను ఉపయోగించి సమాసాలు తయాను చేయవచ్చు.



$x - 3, x + 3, 2n, 5m, \frac{p}{3}, 2y + 3, 3l - 5,$ మొదలైనవి.



# Ratio and Proportion

0650CH12

Chapter 12

## 12.1 Introduction



In our daily life, many a times we compare two quantities of the same type. For example, Avnee and Shari collected flowers for scrap notebook. Avnee collected 30 flowers and Shari collected 45 flowers. So, we may say that Shari collected 45 – 30 = 15 flowers more than Avnee.



Also, if height of Rahim is 150 cm and that of Avnee is 140 cm then, we may say that the height of Rahim is 150 cm – 140 cm = 10 cm more than Avnee. This is one way of comparison by taking difference.



If we wish to compare the lengths of an ant and a grasshopper, taking the difference does not express the comparison. The grasshopper's length, typically 4 cm to 5 cm is too long as compared to the ant's length which is a few mm. Comparison will be better if we try to find that how many ants can be placed one behind the other to match the length of grasshopper. So, we can say that 20 to 30 ants have the same length as a grasshopper.

Consider another example.

Cost of a car is ₹ 2,50,000 and that of a motorbike is ₹ 50,000. If we calculate the difference between the costs, it is ₹ 2,00,000 and if we compare by division;

i.e. $\frac{2,50,000}{50,000} = \frac{5}{1}$

# నిష్పత్తి మరియు అనుపాతం

Q3G4T6

అధ్యాయం 12

## 12.1 పరిచయం



మన దైనందినజీవితంలోచాలా సార్లు ఒకే పరిమాణంలో ఉన్నరాశు లనుపోల్చవలిసి వస్తుంది. ఉదాహరణకు, అవని మరియు షారి స్క్రాప్ నోట్ బుక్ కోసం పువ్వులను సేకరించారు. అవని 30 పువ్వులు సేకరించగా, షారి 45 పువ్వులను సేకరించాడు.కాబట్టి, షరీ అవని కంటే 45 – 30 = 15 పువ్వులను ఎక్కువగా సేకరించాడని మనం చెప్పవచ్చు.అలాగే రహీం యొక్క ఎత్తు 150 సెం.మీ మరియు అవనీ ఎత్తు 140 సెం.మీ అయితే,



అప్పుడు రహీం యొక్క ఎత్తు అవని కంటే 150 సెంమీ 140సెం.మీ =10సెం.మీ ఎక్కువ అని మనం చెప్పవచ్చు. వ్యత్యాసాన్ని తీసుకొని పోల్చడానికి ఇది ఒక మార్గం. చీమ మరియు మిడతల పొడవులను పోల్చాలనుకుంటే, వ్యత్యాసాన్ని తీసుకోవడంవల్ల పోలిక వ్యక్తీకరించబడదు.



మిడతల యొక్క పొడవు, సాధారణంగా 4 సెం.మీ నుండి 5 సెం.మీవరకు ఉంటుంది, చీమల పొడవు కొన్ని మి.మీ. మిడతల పొడవుకు సరిపోయేలా ఎన్ని చీమలను ఒకదాని వెనుక ఒకటి ఉంచవచ్చో కనుక్కోవడానికి ప్రయత్నిస్తే పోలిక మంచిది.20 నుండి 30 చీమలు మిడతల పొడవుతో తుల్య పొడవు ఉంటుందిమరొక ఉదాహరణను పరిశీలించండి.ఒక కారు ధర ₹ 2,50,000 మరియుమోటర్ బైక్ ధర ₹50,000. ఖర్చుల మధ్య వ్యత్యాసాన్ని మనం లెక్కించినట్లయితే, అది ₹ 2,00,000 మరియు మనం భాగాహారం ద్వారా పోల్చినట్లయితే;

$$\text{i.e. } \frac{2,50,000}{50,000} = \frac{5}{1}$$

We can say that the cost of the car is five times the cost of the motorbike. Thus, in certain situations, comparison by division makes better sense than comparison by taking the difference. The comparison by division is the Ratio. In the next section, we shall learn more about 'Ratios'.

## 12.2 Ratio

Consider the following:

Isha's weight is 25 kg and her father's weight is 75 kg. How many times Father's weight is of Isha's weight? It is three times.

Cost of a pen is ₹ 10 and cost of a pencil is ₹ 2. How many times the cost of a pen that of a pencil? Obviously it is five times.

**In the above examples, we compared the two quantities in terms of 'how many times'. This comparison is known as the Ratio. We denote ratio using symbol ':'**

Consider the earlier examples again. We can say,

The ratio of father's weight to Isha's weight = $\frac{75}{25} = \frac{3}{1} = 3:1$

The ratio of the cost of a pen to the cost of a pencil = $\frac{10}{2} = \frac{5}{1} = 5:1$

Let us look at this problem.

In a class, there are 20 boys and 40 girls. What is the ratio of

(a) Number of girls to the total number of students.

(b) Number of boys to the total number of students.

**Try These**

1. In a class, there are 20 boys and 40 girls. What is the ratio of the number of boys to the number of girls?
2. Ravi walks 6 km in an hour while Roshan walks 4 km in an hour. What is the ratio of the distance covered by Ravi to the distance covered by Roshan?

First we need to find the total number of students, which is,

Number of girls + Number of boys = 20 + 40 = 60.

Then, the ratio of number of girls to the total number of students is $\frac{40}{60} = \frac{2}{3} = 2 : 3$

Find the answer of part (b) in the similar manner.

Now consider the following example.

Length of a house lizard is 20 cm and the length of a crocodile is 4 m.

"I am 5 times bigger than you", says the lizard. As we can see this



కారు ఖరీదు మోటార్ బైక్ ఖరీదుకు ఐదు రెట్లు ఎక్కువ అని చెప్పవచ్చు. అందువల్ల, కొన్ని సందర్భాల్లో, వ్యత్యాసాన్ని తీసుకోవడం ద్వారా పోల్చడం కంటే భాగాహారం ద్వారా పోల్చడం సహేతుకం. భాగాహారం ద్వారా పోల్చడమే “నిష్పత్తి”.  మనం ‘నిష్పత్తులు’ గురించి మరింత నేర్చుకుందాం.

## 12.2 నిష్పత్తి

ఈ క్రింది వాటిని పరిశీలించండి:

ఇషా బరువు 25 కిలోలు మరియు ఆమె తండ్రి బరువు 75 కిలోలు. తండ్రి బరువు ఈషా బరువు కంటే ఎన్ని రెట్లు ఎక్కువ? ఇది మూడుసార్లు ఉంటుంది.

ఒక పెన్ను ధర ₹10 మరియు పెన్సిల్ ధర ₹2. ఒక పెన్సిల్ ధరకంటే పెన్ను ధర ఎన్నిరెట్లు? స్పష్టంగా ఇది ఐదు రెట్లు.

**పై ఉదాహరణలలో, మనం రెండు పరిమాణాలను ‘ఎన్నిరెట్లు’ అని పోల్చాము..ఈ పోలికను నిష్పత్తి అంటారు. ‘ : ’ గుర్తు ఉపయోగించినిష్పత్తిని సూచిస్తాము .**

మునుపటి ఉదాహరణలను మళ్లీ పరిశీలించండి.,

తండ్రి బరువు మరియు ఈషా బరువు యొక్క నిష్పత్తి = $\frac{75}{25} = \frac{3}{1} = 3:1$

పెన్ను యొక్క ధర మరియు పెన్సిల్ యొక్క ధర యొక్క నిష్పత్తి = $\frac{10}{2} = \frac{5}{1} = 5:1$

ఈ సమస్యను మనం ఇప్పుడు చూద్దాం.

ఒక తరగతిలో, 20 మంది బాలురు మరియు 40 మంది బాలికలు ఉన్నారు. వీటి యొక్క నిష్పత్తి ఎంత?

(a) మొత్తం విద్యార్థుల సంఖ్యకు బాలికల సంఖ్య.

(b) మొత్తం విద్యార్థుల సంఖ్యకు బాలుర సంఖ్య.

మొదట మనం మొత్తం విద్యార్థుల సంఖ్యను కనుగొనాలి.

బాలికల సంఖ్య + బాలుర సంఖ్య = 20 + 40 = 60.

విద్యార్థుల సంఖ్యకు గల నిష్పత్తి = $\frac{40}{60} = \frac{2}{3} = 2:3$

పార్టు (బి) యొక్క సమాధానాన్ని ఇదే పద్ధతిలో కనుగొనండి. ఇప్పుడు ఈ క్రింది ఉదాహరణను పరిశీలించండి.

ఇంటి బల్లి యొక్క పొడవు 20 సెంమీ మరియు మొసలి పొడవు 4 మీటర్లు.

“నేను నీ కంటే 5 రెట్లు పెద్దవాడిని” అని బల్లి చెబుతుంది




**ప్రయత్నించండి**

1. ఒక తరగతిలో 20 మంది బాలురు మరియు 40 మంది బాలికల ఉన్నారు. బాలుర సంఖ్య మరియు బాలికల సంఖ్య యొక్క నిష్పత్తి ఎంత?
2. రవి గంటకు 6 కి.మీ., రోషన్ గంటకు 4 కిలో మీటర్లు నడుస్తాడు. రవి ప్రయాణించిన దూరానికి మరియు రోషన్ ప్రయాణించిన దూరానికి మధ్యఉండే నిష్పత్తి ఎంత?

is really absurd. A lizard's length cannot be 5 times of the length of a crocodile. So, what is wrong? Observe that the length of the lizard is in centimetres and length of the crocodile is in metres. So, we have to convert their lengths into the same unit.

Length of the crocodile = 4 m = 4 × 100 = 400 cm.

Therefore, ratio of the length of the crocodile to the length of the lizard

$= \frac{400}{20} = \frac{20}{1} = 20:1$.

**Two quantities can be compared only if they are in the same unit.**

Now what is the ratio of the length of the lizard to the length of the crocodile?

It is $\frac{20}{400} = \frac{1}{20} = 1:20$.

Observe that the two ratios 1 : 20 and 20 : 1 are different from each other. The ratio 1 : 20 is the ratio of the length of the lizard to the length of the crocodile whereas, 20 : 1 is the ratio of the length of the crocodile to the length of the lizard.

Now consider another example.

Length of a pencil is 18 cm and its diameter is 8 mm. What is the ratio of the diameter of the pencil to that of its length? Since the length and the diameter of the pencil are given in different units, we first need to convert them into same unit.

Thus, length of the pencil = 18 cm = 18 × 10 mm = 180 mm.

The ratio of the diameter of the pencil to that of the length of the pencil $= \frac{8}{180} = \frac{2}{45} = 2:45$.

### Try These

1. Saurabh takes 15 minutes to reach school from his house and Sachin takes one hour to reach school from his house. Find the ratio of the time taken by Saurabh to the time taken by Sachin.
2. Cost of a toffee is 50 paise and cost of a chocolate is ₹ 10. Find the ratio of the cost of a toffee to the cost of a chocolate.
3. In a school, there were 73 holidays in one year. What is the ratio of the number of holidays to the number of days in one year?




Think of some more situations where you compare two quantities of same type in different units.

We use the concept of ratio in many situations of our daily life without realising that we do so.

Compare the drawings A and B. B looks more natural than A. Why?

ఇది అసంబద్ధం. బల్లి యొక్క పొడవు మొసలి పొడవుకు 5 రెట్లు ఉండరాదు. కాబట్టి, తప్పు ఏమిటి? బల్లి యొక్క పొడవు సెంటీమీటర్లు మరియు మొసలి పొడవు మీటర్లలో ఉండటాన్ని గమనించండి. కాబట్టి, మనం వాటి పొడవులను ఒకే ప్రమాణాలలో మార్చాలి.

మొసలి యొక్క పొడవు = 4 మీ. = $4 \times 100 = 400$ సెం. మీ.

అందువల్ల మొసలి పొడవు మరియు బల్లి పొడవు యొక్క నిష్పత్తి $= \frac{400}{20} = \frac{20}{1} = 20:1$.

**రెండు రాశులను ఒకే ప్రమాణాలలో ఉన్నప్పుడు మాత్రమే పోల్చవచ్చు.**

ఇప్పుడు బల్లి పొడవు మరియు మొసలి పొడవు యొక్క నిష్పత్తి ఎంత?

అది $\frac{20}{400} = \frac{1}{20} = 1:20$.

1:20 మరియు 20:1 అనే రెండు నిష్పత్తులు ఒకదానికొకటి భిన్నంగా ఉన్నాయని గమనించండి. 1: 20 నిష్పత్తి అనేది బల్లి యొక్క పొడవు మరియు మొసలి పొడవు యొక్క నిష్పత్తి అయితే, 20: 1 అనేది మొసలి పొడవు మరియు బల్లి పొడవు యొక్క నిష్పత్తి.

ఇప్పుడు మరో ఉదాహరణను పరిశీలించండి.

ఒక పెన్సిల్ యొక్క పొడవు 18 సెం.మీ. మరియు దాని వ్యాసం 8 మి.మీ. పెన్సిల్ యొక్క వ్యాసం మరియు దాని పొడవు యొక్క నిష్పత్తి ఎంత? పెన్సిల్ యొక్క పొడవు మరియు వ్యాసం వేర్వేరు ప్రమాణాలలో ఇవ్వబడ్డాయి కనుక, మనం మొదట వాటిని ఒకేప్రమాణాలలో మార్చాల్సి ఉంటుంది.

అందువలన, పెన్సిల్ యొక్క పొడవు = 18సెం.మీ.= $18 \times 10$ మి.మీ. = 180 మి.మీ..

పెన్సిల్ యొక్క వ్యాసం మరియు పెన్సిల్ యొక్క పొడవు యొక్క నిష్పత్తి.

$= \frac{8}{180} = \frac{2}{45} = 2:45$.

ఒకే రకమైన రెండు రాశులను వేర్వేరు ప్రమాణాలలో పోల్చగలిగె మరి కొన్ని సందర్భములు ఆలోచించండి.

**ప్రయత్నించండి**

1. సౌరభ్ తన ఇంటి నుండి పాఠశాలకు చేరుకోవడానికి 15ని. తీసుకుంటాడు మరియు సచిన్ ఇంటి నుండి పాఠశాలకు చేరుకోవడానికి ఒక గంట పడుతుంది. సౌరభ్ తీసుకునే సమయం మరియు సచిన్ తీసుకునే సమయం యొక్క నిష్పత్తిని కనుగొనండి.
2. ఒక టోఫీ ధర 50పైసలు మరియు చాక్లెట్ ధర ₹10. ఒక టోఫీ యొక్క ధర మరియు చాక్లెట్ ధర యొక్క నిష్పత్తిని కనుగొనండి.
3. ఒక స్కూలులో, ఒక సంవత్సరంలో 73 సెలవులు ఉండేవి. ఒకసంవత్సరంలో సెలవులసంఖ్య మరియు రోజుల సంఖ్య యొక్క నిష్పత్తి ఎంత?


A B

మనదైనందిన జీవితంలో అనేక సందర్భాల్లో నిష్పత్తి అనే భావనను మనం తెలియకుండానే ఉపయోగిస్తాము

A మరియు B గీచిన చిత్రాలను పోలితే B గీచిన చిత్రం సహజంగా కనిపిస్తుంది ఎందుకు?

The legs in the picture A are too long in comparison to the other body parts. This is because we normally expect a certain ratio of the length of legs to the length of whole body.

Compare the two pictures of a pencil. Is the first one looking like a full pencil? No.

Why not? The reason is that the thickness and the length of the pencil are not in the correct ratio.



**Same ratio in different situations :**

Consider the following :

- Length of a room is 30 m and its breadth is 20 m. So, the ratio of length of the room to the breadth of the room = $\frac{30}{20} = \frac{3}{2} = 3:2$
- There are 24 girls and 16 boys going for a picnic. Ratio of the number of girls to the number of boys = $\frac{24}{16} = \frac{3}{2} = 3:2$

  The ratio in both the examples is 3 : 2.
- Note the ratios 30 : 20 and 24 : 16 in lowest form are same as 3 : 2. These are equivalent ratios.
- Can you think of some more examples having the ratio 3 : 2?

  It is fun to write situations that give rise to a certain ratio. For example, write situations that give the ratio 2 : 3.
- Ratio of the breadth of a table to the length of the table is 2 : 3.
- Sheena has 2 marbles and her friend Shabnam has 3 marbles.

  Then, the ratio of marbles that Sheena and Shabnam have is 2 : 3.

